



ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
10-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 160

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# పట్టణాల అభివృద్ధి కేవలం
# కాంగ్రెస్‌తోనే సాధ్యం

## 12 ఏళ్ల బిజెపి పాలన, పదేళ్ల బిఆర్ఎస్ పాలన చూడండి

- రాష్ట్రంలో అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం
- మోడీకి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏమిటో
- తెలంగాణ రూపాయి ఇస్తే..42 పైసలే వాపస్ వస్తున్నాయి
- ఉత్తరాది బీహార్, యూపిలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి
- దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధాని మోడీ
- దక్షిణాది సొమ్ముతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు
- ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఏం చేస్తున్నట్లు
- మీడియా సమావేశంలో గణాంకాలతో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ప్రభాత సూర్య :** మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు మోడీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు.

2లో



## స్పీకర్ తీరుపై విపక్షాల అసంతృప్తి

### అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టే యోచన

### ఖర్గేతో వివిధ పక్షాల నేతల భేటీలో చర్చ

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగకపోవడంతో ఇటు అధికార పక్ష సభ్యులు, అటు విపక్ష సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గందరగోళ పరిస్థితుల మధ్య ఉభయసభల కార్యకలాపాలకు తరచు అంతరాయం కలుగుతోంది.

2లో

## ఓటు కోసం నేతల పాట్లు

### ఎక్కడెక్కడో ఉన్న వారి కోసం ఆరా

### వచ్చేవారికి ఆఫర్లతో రప్పించే యత్నం



## మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

### రాజకీయాలు కాదు..అభివృద్ధి ముఖ్యం

### ఎన్నికల ప్రచార సభలో డిప్యూటి సిఎం భట్టి

**ఖమ్మం, ప్రభాత సూర్య :** మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2లో

## రేవంత్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయం

### అందుకే ఓటుకునోటు ఫైళ్లు దగ్ధం

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపణ



2లో



## ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

116 మున్సిపాలిటీలు ,7 మున్సిపల్ కార్పొరేషన్లలో హోరెత్తిన ప్రచారం

11న పోలింగ్‌కు ఎన్నికలసంఘం సర్వం ఏర్పాట్లు

## సిఎం వ్యాఖ్యలపై మండిపడ్డ గొగోయ్

పాక్‌తో సంబంధాలు అందగట్టడంపై ఆగ్రహం

చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరిక



2లో

## రెండేళ్ల తరవాత మళ్లీ అధికారం మాదే

### పాలన చేతకాక...హామీలను అటకెక్కించారు

### హామీల అమలుకు నిలదీస్తూనే ఉంటాం

### భూపాలపల్లి ప్రచారంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

**జయశంకర్ భూపాలపల్లి,ప్రభాత సూర్య :** రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.రెండేళ్ల తర్వాత ఎగిరేది గులాబీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను తిట్టినోళ్లు ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని హెచ్చరించారు.




# పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం

మోడీ ముఖం చూసి ఓటేయమని బిజెపి అడగడాన్ని ఎద్దేవా చేశారు. బిజెపి అధ్యక్షుడు ప్రచారంలో పాల్గొన్నా రాష్ట్రానికి ఒక్క పైసా ఉపయోగం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తూ భారీగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన వాటాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తూ ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా పన్నుల పునఃపంపిణీలో కేంద్రం అనుసరిస్తున్న తీరును ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న ప్రతి రూపాయికి ప్రతిఫలంగా రాష్ట్రానికి కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, ఇది రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర రాష్ట్రాలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళ్తున్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్‌లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, నోట్ల రద్దు సమయంలో కేసీఆర్ అసెంబ్లీని ప్రత్యేకంగా ఏర్పాటు

చేసి మరీ ప్రధాని మోదీని అభినందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పలేదా అని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం బయటపడదని అనుకుంటున్నారని, కానీ బీఆర్ఎస్ , బీజేపీ మధ్య పక్కాగా 'క్విడ్ ప్రో కో' ఒప్పందం నడుస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అత్యంత ఖరీదైన ఫార్ములా-ఈ కారు రేస్ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఈడీ వద్ద ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసినా కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని అడిగారు. బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే బీజేపీ ఈ కేసులను అటకెక్కించిందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని, కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి పైసాను సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తును ఆలోచించుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న భాజపా.. తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేసిందా? అని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని ప్రధాని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారు. వాటి గురించి చెప్పట్లేదు.. కానీ, మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ కేంద్రం నుంచి నిధులు తెచ్చి తిరిగిస్తామని గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఆ హామీని నమ్మి ఆ పార్టీకి చెందిన 50 మందిని కార్పొరేటర్లుగా గెలిపించారు. ఎన్నికలయ్యాక అడిగితే.. వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారు. తెలంగాణకు రూ.లక్షల కోట్లు ఇచ్చామని భాజపా నేతలు చెబుతున్నారు. దీనిపై సీఎస్‌ను వివరణ అడిగితే.. మనం రూపాయి చెల్లిస్తే.. కేంద్రం 42 పైసలు ఇస్తోందని చెప్పారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షిణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయి. తెలంగాణకు వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారు. హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి.. ఏపీకి తరలించారు. ఇప్పుడు మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. అసలు మున్సిపల్ ఎన్నికలకు మోదీకి ఏం సంబంధం? భాజపా నేతలకు దేవుడు అసదుద్దీన్ ఒవైసీ. ఆయన పేరు లేకుండా ఆ నేతల ప్రచారం ఉండదు. మత రాజకీయాల ద్వారా భాజపా రాజకీయ మనుగడ సాగిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇకపోతే తెలంగాణ కోరిన మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ వంటి పథకాలపై ఎలాంటి కదలిక లేదన్నారు. అయితే తెలంగాణ అభివృద్ధికి తాము రెండేళ్లలో అనేక పనులు చేపట్టామని అన్నారు.

## రేవంత్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయం

**మెదక్,,ప్రభాత సూర్య :**ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి నిప్పులు చెరిగారు. సోమవారం మెదక్‌లో హరీశ్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. అందుకే ఫోరెన్సిక్ ల్యాబ్‌ను దగ్ధం చేశారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ఈ కేసులో జైలుకు వెళ్లకుండా ఉండేందుకే సాక్ష్యాలను మాయం చేశారంటూ తెలంగాణ సీఎంపై ఆయన మండిపడ్డారు. ఈ ఫోరెన్సిక్ ల్యాబొరేటరిలో జరిగిన ఈ ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగింది కాదన్నారు. ఇది సీఎం రేవంత్ డైరెక్షన్‌లో జరిగిందంటూ ఆయన బల్లగుద్ది చెప్పారు. ఈ ప్రమాదం వెనుక సీఎం రేవంత్ రెడ్డి హస్తం ఉందన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగ అంటూ రేవంత్‌ని వ్యాఖ్యానించారు. జైలుకు పోయే సమయం ఆసన్నమైందని.. అందుకే సాక్ష్యాలు మాయం చేసేందుకు హైద్రాబాద్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌ను దగ్ధం చేశారంటూ రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. పోలీసుల సహకారంతోనే సీఎం



ఈ కుట్రపన్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ డైరెక్షన్‌లోనే పోలీసులు చేసిన దహనఖాండ ఇది అని అభివర్ణించారు. రెండున్నరేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది గుండు సున్నా అని రేవంత్ పాలనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



## రెండేళ్ల తరవాత మళ్లీ అధికారం మాదే

మా కార్యకర్తల జోలికొస్తే ఊరుకోమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారానికి చివరి రోజు భూపాలపల్లిలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. హామీలు అమలు చేయాలని బరాబర్ అడుగుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకూ వెంటపడుతూనే ఉంటామని తెలిపారు. అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల్లో గెలిస్తే కల్యాణలక్ష్మి డబ్బులతో పాటు తులం బంగారం ఇస్తానని అబద్ధాలు చెప్పిందని అన్నారు. కానీ ఇప్పుడు మొఖం బాగోలేక అద్దం పగులగొట్టినట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఉన్నప్పుడు డిసెంబర్‌లోనే రైతుబంధు పడేదని గుర్తుచేశారు. ఇప్పుడు ఫిబ్రవరి వచ్చినా రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. భూపాలపల్లి జిల్లాను రద్దు చేయనని రేవంత్ రెడ్డి అంటున్నాడని కేటీఆర్ తెలిపారు. నువ్వు పెట్టినవా తీసేయడానికి.. రెండేళ్లలో ఈ పొట్టోడు ఏం పీకిండని ప్రశ్నించారు. జిల్లాను రద్దు చేస్తే నీ వీపు చింతపండు చేస్తారని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాను తెచ్చింది అభివృద్ధి చేసింది కేసీఆర్ అని తెలిపారు. సింగరేణి కాంట్రాక్టులను రేవంత్ రెడ్డి తన బామ్మర్దికి కట్టబెట్టిండని పేర్కొన్నారు. బొగ్గు కుంభకోణం బయటపెట్టామని ఫేక్ నోటీసులు ఇచ్చారని తెలిపారు. ఓటుకు నోటు కేసులో ఆధారాలు ఉండకూడదని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో నిప్పు పెట్టి తగులబెట్టారని మండిపడ్డారు. తెలంగాణను ఆగం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలని గల్లా పట్టుకుని అడగండని ఓటర్లకు పిలుపునిచ్చారు. తులం బంగారం ఎప్పుడిస్తావని అడగాలన్నారు. రేవంత్ రెడ్డికి ఓటుతోనే కర్రుకాల్చి వాత పెట్టాలన్నారు. బూతుల ముఖ్యమంత్రికి పోలింగ్ బూత్‌లోనే బుద్ధి చెప్పాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అన్ని వార్డుల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఇదిలావుంటే అసలు కాంగ్రెస్ వాళ్లు మసకబడితే నకిలీ తెలుగుదేశపోడు ముఖ్యమంత్రి అయ్యిండని రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఎద్దేవా చేశారు.

## ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్,ప్రభాత సూర్య :**తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచార పర్వం ముగిసింది. చివరిరోజు ఉధృతంగా ప్రచారం సాగింది. కాంగ్రెస్ నుంచి మంత్రులు తమ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు కూడా ప్రచారంలో దూసుకుపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు , 7 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. అధికార , ప్రతిపక్ష పార్టీలు తమ సత్తా నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలను సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్నాయి. అగ్రనేతల పర్యటనలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారంతో ఇన్నాళ్లూ మార్మోగిన వీధులన్నీ ఇప్పుడు నిశ్శబ్దంగా మారాయి. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి పట్టం కడతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ఎన్నికల్లో ఓటర్ల బలం గణనీయంగా ఉంది. మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి మొత్తం 52,43,023 మంది ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. ఇందులో పురుష ఓటర్ల సంఖ్య 25,62,639 కాగా, 26,80,014 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం ఈ ఎన్నికల్లో కీలక పరిణామంగా కనిపిస్తోంది. వీరితో పాటు మరో 640 మంది ఇతర ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,195 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల కోసం 16,031 బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధం చేశారు. పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు 1,379 మంది రిటర్నింగ్ ఆఫీసర్లు (ఖీక్ష), 1,547 మంది సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించారు. క్షేత్రస్థాయిలో 9,560 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఖక్ష), 31,428 మంది ఇతర సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు.

## రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు ,హత్యలు

(మొదటి పేజీ తరువాయి)

**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి,ప్రభాత సూర్య :** రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దారుణాలు పెరిగిపోయాయని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ట్యాక్స్‌లు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వ లేదని చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతోందని విమర్శించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని అరుణ తెలిపారు. అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగాపార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించానని చెప్పుకొచ్చారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్, భూత్‌పూర్, జడ్చర్ల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అవసరముందని ఎంపీ అన్నారు. మహబూబ్‌నగర్ చుట్టుపక్కల గ్రామాలు విలీన గ్రామాలుగా కలిశాయని ఎంపీ అరుణ వివరించారు. కార్పొరేషన్ అభివృద్ధి కోసం మాస్టర్ ఎ÷-లాన్ కూడా అవసరం ఉందని చెప్పుకొచ్చారు. పట్టణాల్లో స్లమ్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు ఎన్నికల్లో గెలవగానే సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. అవినీతి రహిత, పారదర్శకమైన పాలన అందించడమే బీజేపీ లక్ష్యమని ఉద్ఘాటించారు. ప్రతి వార్డులో డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర అంశాలపై దృష్టి సారించి.. కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ మేనిఫెస్టోను ప్రజలకు అనుకూలంగా తయారుచేసి, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని డీకే అరుణ పేర్కొన్నారు.

## ఓటు కోసం నేతల పాట్లు

**నిజామాబాద్,ప్రభాత సూర్య :**మున్సిపాలిటీ ఎన్నికలకు ఒక్కరోజే సమయం ఉండడంతో ఓట్లు వేసే వారి గురించి అభ్యర్థులు ఆరా తీస్తున్నారు. ఉపాధి, ఉద్యోగాల కోసం వెళ్లిన వారిని రప్పించేందుకు రంగంలోకి దిగారు. బరిలో ఉన్న అభ్యర్థులు తమ వార్డులోని ఓటర్లు ఎక్కడెక్కడ ఉన్నారు.. ఎవరు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారని ఆరా తీస్తూ వారిని ప్రసన్నం చేసుకునేందుకు పరుగులు పెడుతున్నారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు ఒక్క రోజే ఉండడంతో గెలుపే లక్ష్యంగా ఓటర్లను తమ వైపు తిప్పుకునేలా పలువురు అభ్యర్థులు హామీలతో పాటు ఆఫర్లు ఇస్తున్నారు. గంపగుత్త ఓట్లను రాబట్టేందుకు కులసంఘాలకు భారీగా తాయిలాలతో గాలం వేసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. పట్టణాల్లో ఓటర్లు వివిధ పనులో బీజిగా ఉంటుండడంతో అభ్యర్థులు తెల్లవారగానే ఓటర్ల ఇళ్లకు అభ్యర్థులు తమ అనుచరగణంతో కాలనీల్లోని పలువురి ఇళ్లకు వెళ్లి ఓట్లు అడుగుతున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో ఆయా వార్డుల్లో ప్రధాన వీధుల్లో పర్యటిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థుల గుర్తులతో కూడిన కరపత్రాలను ఓటర్లకు అందిస్తూ తమకే ఓటు వేయాలని ప్రాధేయపడుతున్నారు. ఈనెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ దేవుళ్ళు ఓటు వేసి ఎవరిని గెలిపిస్తారో వేచి చూడాల్సిందే. మున్సిపల్ ఎన్నికల్లో ఒక్కో ఓటు కీలకం కానుంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అభ్యర్థులు ఒక్కో ఓటు కోసం పడరాని పాట్లు పడుతున్నారు. అభ్యర్థులు మున్సిపల్ ఎన్నికల్లో ప్రతీ ఓటు తమకే పడేలా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఓటరు జాబితాలో నమోదైన ఓటర్ల ఇంటింటికి అభ్యర్థులు వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఉద్యోగాలు, ఉపాధి రీత్యా ఇతర పట్టణాలకు ప్రాంతాలకు వలస వెళ్లిన పట్టణ ఓటర్లను రప్పించేందుకు అభ్యర్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఓటరు జాబితాలో నమోదై స్థానికంగా ఉండని వారిని తమవైపు తిప్పుకునేందుకు అభ్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నారు. తమ మద్దతుదారులు ఎవరెవరు ఎక్కడ ఉన్నారనే వివరాలను సేకరించి వారితో రోజుకు ఒకసారైన మాట్లాడుతూ తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. ఎక్కువ మంది ఓటర్లు ఉంటే వారి వద్దకు తమ సన్నిహితులను పంపిస్తున్నారు.

## మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశానవాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నా మని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## స్పీకర్ తీరుపై విపక్షాల అసంతృప్తి

సభలో తమను మాట్లాడేందుకు అనుమతించడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే యోచనలో విపక్షాలు ఉన్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే నోటీసులు కూడా ఇచ్చినట్టు చెబుతున్నారు. విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాలి. ఆప్రకారం బడ్జెట్ రెండో విడత సమావేశాల్లో అవిశ్వాస తీర్మనం సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది.

## సిఎం వ్యాఖ్యలపై మండిపడ్డ గొగోయ్

**గౌహతి,ప్రభాత సూర్య :** అస్సాంలో రాజకీయ వాతావరణం సోమవారంనాడు ఒక్కసారిగా వెడెక్కింది. తన కుటుంబానికి పాకిస్థాన్ ఏజెంట్ అలీ తౌఖీర్ షేక్‌తో సంబంధాలున్నాయంటూ ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ చేసిన ఆరోపణలపై లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష ఉపనేత గౌరవ్ గొగోయ్ మండిపడ్డారు. 'సిట్' నివేదికను ముఖ్యమంత్రి తొక్కిపెట్టారని ఆరోపించారు. తన భార్య, మైనర్ పిల్లలను కూడా ఇందులోకి లాగారని, వారిపై అసంబద్ధమైన, తప్పుడు ఆరోపణలు చేసిన సీఎంపై చట్టపరంగా ముందుకు వెళ్తామని చెప్పారు. గొగోయ్ 2013లో పాకిస్థాన్ వెళ్లడాన్ని హిమంత బిశ్వ శర్మ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తాజాగా ప్రశ్నించారు. వీసా పర్మిషన్ ఉన్న ప్రాంతాలకు, ఆయన పర్యటించిన లొకేషన్లకు మధ్య తేడాలున్నాయని అన్నారు. తక్షశిల అంటూ గొగోయ్ చెప్పిన ప్రదేశం ఇస్లామాబాద్‌లో లేదని, పాకిస్థాన్‌లోని రావల్పిండి జిల్లాలో ఉందని అన్నారు. ఇది అనేక ప్రశ్నలకు తావిస్తోందన్నారు. లాహోర్, కరాచీ, ఇస్లామాబాద్‌లకు మాత్రమే పర్యటనకు వీసా అనుమతిస్తుంటే ఆయన తక్షశిల ఎలా వెళ్లారని నిలదీశారు. నిర్దేశిరచిన ప్రదేశాల్లో మినహా ఇతర చోట్లకు వెళ్లేందుకు పాకిస్థాన్ ఇమిగ్రేషన్ రూల్స్ అనుమతించవన్నారు. రావల్పిండిలో పాకిస్థాన్ ఆర్మీ జనరల్ హెడ్‌క్వార్టర్స్ కూడా ఉందన్నారు. గొగోయ్ వెళ్లడానికి ఎలా అనుమతించారని ప్రశ్నించారు. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అన్నారు. శర్మ ఆరోపణలపై గౌరవ్ గొగోయ్ వెంటనే స్పందించారు.

# ప్రలోభాలకు లొంగకుండా ప్రజల కోసం పనిచేసే సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరిని గెలిపించండి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 09( ప్రభాత సూర్య ):** డబ్బు, ఇతర ప్రలోభాలకు లొంగకుండా ప్రజల కోసం నిరంతరం పనిచేసే 4వ వార్డు సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా వార్డు ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం పోచంపల్లి మున్సిపల్ 4వ వార్డు సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి ని గెలిపించాలని కోరుతూ వార్డు మొత్తం వడ్డేపల్లి యాదగిరితో కలిసి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ్మా పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ వార్డులో ఉన్న సమస్యల పైన అవగాహన ఉండి సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో ప్రజల పక్షాన నిలబడి పోరాడే నాయకుడి గురించి ప్రజలు ఆలోచించాలని అన్నారు. ఓట్ల కోసం డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలు పెట్టి ఓట్లు దండుకునేవారు ప్రజలకు సేవ చేయరని అన్నారు. పోచంపల్లి మున్సిపల్ పట్టణము ఏర్పడిన నాటినుండి సమగ్రాభివృద్ధి కోసం, కార్మికుల, చేనేత కార్మికుల, వృత్తి దారుల, రైతుల, వ్యవసాయ కూలీల హక్కుల కోసం సిపిఎం ఆధ్వర్యంలో నిరంతరం ఉద్యమాలు చేపడుతున్న ఉద్యమాలలో కీలకంగా పనిచేస్తున్న వడ్డేపల్లి యాదగిరి ని ఓట్లు వేసి గెలిపించాలని నర్సింహ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మాజీ జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, పట్టణ, మండల కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, పొన్నమోని కృష్ణ, పత్తి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## కిరాణా దుకాణాన్ని మూసి వేపియండి

### పంచాయతీ కార్యాలయం ఎదుట విద్యార్థుల తల్లి తండ్రులు నిరసన

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 09:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కొన్యాల గ్రామంలో ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధాన ద్వారం వద్ద కిరాణా దుకాణం ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శి,సర్పంచి కి పలు మార్లు విన్నవించినా వారు పట్టించుకోక పోవడంతో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు.పాట శాల ముందు నుండి జోగిపేట సంగారెడ్డి రోడ్డు ఉండడంతో ఇతర ప్రాంతాల నుండి భారీ వాహనాలు తిరగడంవల్ల విద్యార్థిని విద్యార్థులు తిను బండారాలకోసం తరచూ కిరాణా దుకాణం కు వెళుతూ ఉంటారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఏవైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కనుక ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.తక్షణమే గ్రామ సర్పంచి సుజాత సత్యం,గ్రామ పంచాయతీ కార్యదర్శి స్పందించి కిరాణా దుకాణం తొలగించి తమ తమ పిల్లలను ప్రమాదాలనుండి కాపాడాలని తల్లి తండ్రులు విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమం లో పలంచ రాజీవ్ గాంధీ,జగ్గంపేట పోచయ్య, పత్తి మహిపాల్,బాదంపేట కిష్టయ్య, మాదారం అశోక్,తుమ్మల సామిల్,ఏర్పుల అశోక్, ఎల్లేందర్,కంది.ఆనందం,తుమ్మల ప్రేమ్ కుమార్.పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే 18 వార్డు అభివృద్ధి సాధ్యం

### 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్



**చౌటుప్పల్.ఫిబ్రవరి 9. ప్రభాత సూర్య:** కాంగ్రెస్ పార్టీతోనే వార్డుల అభివృద్ధి సాధ్యమని 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ అన్నారు.18 వ వార్డు అభివృద్దే శ్రేయస్సుగా భావించి వస్తున్న కౌన్సిలర్ అభ్యర్థి గూగులోతు అరుణ శంకర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గూగులోతు అరుణ శంకర్ ను ఆశీర్వదించి 18 వవార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని కోరుతూ సోమవారం ఉదయం మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ ఆధ్వర్యంలో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గూగులోతు అరుణ శంకర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని మున్సిపాలి టీలో మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 18 వ వార్డులో మరింత అభివృద్ధి సాధించి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికలలో చేయి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపిస్తే 18 వ వార్డును మరింత అభివృద్ధి చేయడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఏ పార్టీకి కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకొచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే 18వ వార్డు అభివృద్ధి సాధ్యమన్నారు. 18 వ వార్డును ఆదర్శవార్డుగా తీర్చిదిద్దటమే తన లక్ష్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. 18 వ వార్డులో సమగ్ర అభివృద్ధి జరగాలంటే వార్డు ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టాలన్నారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు, కాంగ్రెస్ నాయకులు, యువత పాల్గొన్నారు.



## మునిసిపల్ ఎన్నికల సామాగ్రి పంపిణి, స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించి సూచనలు చేసిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

**మిర్యాలగూడ ,ఫిబ్రవరి 9:- (ప్రభాత సూర్య):** మునిసిపల్ సాధారణ ఎన్నికలు-2026లో భాగంగా మిర్యాలగూడ మునిసిపల్ 48 వార్డులకు ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణి, స్వీకరణ కేంద్రాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ సోమవారం పరిశీలించారు. 48 వార్డులకు 244 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాలకు ప్రెసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రీసైడింగ్ ఆఫీసర్స్ కు ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లేందుకు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్స్, ఇతర సామాగ్రిని మంగళవారం తీసుకు వెళ్లనున్నారు. వారి కోసం భారీగా షామియానాలను ఏర్పాటు చేశారు. వాటిని సబ్ కలెక్టర్ అమిత్ పరిశీలించి లోటు పాట్లు ఉంటే సలహాలు, సూచనలిచ్చారు. ఆయన వెంట మునిసిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్, డిఇఇ వెంకన్న, మేనేజర్ జి.జ్ఞానేశ్వరి, టిపిఎస్ కె.అంజయ్య, రెవిన్యూ శాఖ ఆర్ఐలు టి.రామకృష్ణ, బి.సత్యనారాయణ, కృష్ణయ్యలున్నారు.

## సేవ పురస్కారం అందుకున్న కాంగ్రెస్ నాయకులు ఎల్ వెంకటేష్ ముదిరాజ్...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** రవీంద్ర భారతి లో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ అవార్డు కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఎల్. వెంకటేష్ ముదిరాజ్ అనంతరం వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు గాను గుర్తించి రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు గాయకుడు నల్గొండ గద్దర్ నరసన్న చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సినీ నటులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా బోధి ఫ్రీ స్కూల్ 3వ వార్షికోత్సవ వేడుకలు



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 09 (ప్రభాత సూర్య) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ వెస్ట్ సాయి నగర్ లో ఉన్న మహా బోధి ఫ్రీ స్కూల్ మూడవ సంవత్సర వార్షికోత్సవం వివేకానంద నగర్ వివేకనంద అపార్ట్మెంట్స్ కమ్యూనిటీ హాల్లో డైరెక్టర్ గుండడి రవీందర్ కుమార్, ప్రిన్సిపల్ లావణ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, వెస్ట్ సాయి నగర్ అధ్యక్షులు జి ప్రభాకర్, ఫౌండర్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు దశమంతరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అధ్యక్షులు జె పురేందర్ రెడ్డి మాట్లాడుతూ మహా బోధి ఫ్రీ స్కూలు ఫౌండర్ రవికుమార్, ప్రిన్సిపల్ లావణ్య ఆధ్వర్యంలో చిన్నారి పిల్లలకు విద్య బోధించడం, పిల్లలకు ఆటపాటలతో క్రీడలతో చిన్నారులు ఉత్సాహంగా ఉండటానికి టీచర్స్ ఎంతో జాగ్రత్తగా పిల్లలను చూసుకొని విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ఫ్రీ స్కూల్లో పునాది పటిష్టంగా ఉంచడానికి స్కూల్ యజమాన్యం, టీచర్స్ ఎంతో శ్రద్ధతో పిల్లలకు మంచి గుణగణాలతో ముందుకు తీసుకెళ్తూ శ్రద్ధతో చూసుకుంటున్నారని, స్కూలు యజమాన్యానికి టీచర్లకు చిన్నారులకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేకంగా అభినందనలు జె పురేందర్ రెడ్డి తెలుపుతూ దినదిన అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుచున్నానని అన్నారు. డైరెక్టర్ గుండడి రవికుమార్ మాట్లాడుతూ స్కూల్లో చిన్నారులను కంటికి రెప్పలా కాపాడుతూ మంచి పటిష్టమైన ఫౌండేషన్ తో పిల్లలకు విద్యతో పాటు ఆటపాటలతో మానసికంగా ఉత్సాహంగా ఉండటానికి ఎంతో కృషి చేస్తూ ఉన్నామని అన్నారు. స్కూల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు చిన్నారులకు వారి తల్లిదండ్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



## విద్యార్థులు టాలెంట్ టెస్టులను సద్వినియోగం చేసుకోవాలి

### యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్రెడ్డి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నేత కుర్ర సైదా




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 9:** (ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను మిర్యాలగూడ పట్టణం బకాల్వాడ జడ్పి హైస్కూల్ కేంద్రంలో విడుదల చేశారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదనాయక్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మొదటిసారి కామన్ పరీక్షలకు సిద్ధమవుతున్న తరుణంలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు మొదటిసారి పరీక్షలకు హాజరై విద్యార్థులలో ఆందోళన భయం లేకుండా రాసేందుకు ప్రతిభా పరీక్షలు ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మాటలతో పాస్ అయి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎస్ఎఫ్ఐ కోరుకుంటున్నదన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, పాఠశాలలో చదువుకునే పేద మధ్య తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రణాళిక బద్ధంగా చదివితే కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు. విద్యార్థినీ విద్యార్థులు శ్రమ ఆయుధం అయితే విజయం బానిస అవుతుందని సంగతి గుర్తుంచుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ ఎప్పుడు బంద్ లు ఆందోళనలు కార్యక్రమాలు కాకుండా విద్యార్థులకు మోడల్ టాలెంట్ టెస్ట్, మోడల్ ఎంసెట్, క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్, చేగువేరా ఆశయాలతో స్వాతంత్రం, ప్రజాస్వామ్య , సోషలిజం లక్ష్యాలతో దేశభక్తి గల విద్యార్థి సంఘం గావుంటుందన్నారు. మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమంటూ దృఢ సంకల్పంతో పనిచేస్తున్న ఎస్ఎఫ్ఐలో విద్యార్థులు చేరి అందరికీ విద్యా వైద్యం అందింతవరకు భారత విద్యార్థి పరిరక్షణ సమస్యల పోరాటాలు నిర్వహిస్తుందని ఈ పోరాటంలో విద్యార్థులు కలిసి రావాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్నాయక్ యుటిఎఫ్ మండల బాధ్యులు శ్రీనివాసరావు సాజిద్ అలీ హరి రాము ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసన్న ఎస్ఎఫ్ఐ నాయకులు బన్నీ వెంకటేష్ రవి తరుణ్ కళ్యాణ్ రమేష్ పాల్గొన్నారు.

# నర్సాపూర్ మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరడం ఖాయం: మాజీ మంత్రి హరీష్ రావు





**ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి09:** నర్సాపూర్ మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.మెదక్ జిల్లా నర్సాపూర్ లో మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రోడ్ షోలో పాల్గొని ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చి 26 నెలలు గడిచినా ఏ ఒక్క హామీని కూడా అమలుచేయలేదన్నారు.వృద్ధులకు 4000 రూపాయలు, మహాలక్ష్మి పేరిట నెలకు మహిళలకు 2500 రూపాయలు ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడగడానికి కాంగ్రెస్ నాయకులు ఇండ్లవద్దకు వస్తే నిలదీయాలని హరీష్ రావు ప్రజలను కోరారు.గత బిఆర్ఎస్ హాయంలో మేం ఏం చేశామో చెపుతాం ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డికి తిట్లు , సీట్లు, తప్పా రాష్ట్రాన్ని పరిపాలించడం తెలియదన్నారు.ఆరు గ్యారంటీల లో ఒక్కటి కూడా అమలుచేయ నీ దద్దమ్మ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. మెదక్ జిల్లా లో ఎన్నికల ప్రచారం చేయడానికి బయటపడే రేవంత్ రెడ్డి రాలేదని హరీష్ రావు విమర్శించారు. కే సి ఆర్ ఉంటే కరోనా ఉన్నా రైతు బంధు వచ్చింది,కెసిఆర్ ఉంటే 24 గంటల విద్యుత్ వచ్చేదని, ఈ ప్రభుత్వంలో 12 గంటలే విద్యుత్ సరఫరా చేస్తున్నారని ఆయన ఎద్దేవ చేశారు.ఎన్నికల సమయంలో వృద్ధులకు 4000 రూపాయలు ఇస్తామని బాండ్ పేపర్ రాశిచ్చి ఇప్పటివరకు పెన్షన్లు ఇవ్వకపో వడం సిగ్గు చేటన్నారు. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని వోడగొట్టి బి ఆర్ ఎస్ ను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.ఏడుపాయల వనదుర్గా మాతా మీద ఒట్టు వేసి రుణ మాఫీ చేస్తా నాన్నా రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఎంతమందికి రుణ మాఫీ చేశారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులను,యువతను ,మోసంచేసింద న్నారు.తెలంగాణలో 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు.కేంద్రం ఎరువుల ధరలు,పాలు, పెట్రోల్, డీజిల్,బంగారం,ధరలు విపరీతంగా పెంచి సామాన్యుని నడ్డి విరిచిందన్నారు. అమెరికా తో గొడవపెట్టుకొని బీజేపీ విధానాల వల్ల చదువుకునే విద్యార్థుల భవిష్యత్తు కేంద్రం ఆగం చేసిందని అన్నారు.నర్సాపూర్ మున్సిపాలిటీలో బి జె పీ ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టకుండా ఓట్లు ఎలా అడుగుతు న్నారని ఆయన ప్రశ్నించారు.కావున వచ్చే రెండు సంవత్సరాలలో రాష్ట్రంలో వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే మీకు అవసరమైన పనులు చేసే బాధ్యత ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిది,నాది అని బరోసా కల్పించారూ మాజీ మంత్రి హరీష్ రావు.నర్సాపూర్ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ఆయన తెలిపారు.అభివృద్ధి ఎవరు చేస్తారో వారిని గుర్తించి ఓటు వేయాలన్నారు.మరో సారి నర్సాపూర్ మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగురవే యడం ఖాయమని ఆయ న ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో మెదక జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్,మాజీ జెడ్పీ కోప్షన్ సభ్యులు మన్సూర్, నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్,నర్సాపూర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నయీముద్దీన్, హత్నూర మాజీ ఎంపీ పి వావిలాల నర్సింలు,రమణ గౌడ్,సారా రామ గౌడ్, అశోక్ రెడ్డి,గౌరీశంకర్, రాం చంద్రా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




## 20వ వార్డు అభివృద్ధి ధ్యేయంగా డబ్బ శశిరేఖ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు

### 20వ వార్డులో బైక్ ర్యాలీ విజయవంతం

### అభ్యర్థి గెలుపు ఖాయమంటున్న ప్రజాసంఘాల నాయకులు

**నారాయణపేట, ఫిబ్రవరి 09( ప్రభాత సూర్య ):** నారాయణపేట మున్సిపల్ ఎన్నికల వేళ 20వ వార్డు రాజకీయ వాతావరణం వేడెక్కింది. వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని డబ్బ శశిరేఖ సోమవారం తన మద్దతుదారులతో కలిసి ముమ్మరంగా ప్రచారం మరియు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకుంటూ, బ్యాలెట్ పేపర్‌లోని సీరియల్ నెంబర్ 4 ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ప్రచారంలో పాల్గొన్న ప్రముఖ రజక నాయకులు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మరియు బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బుర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. డబ్బ శశిరేఖ గెలుపు వార్డు అభివృద్ధికి నాంది పలుకుతుందని ధీమా వ్యక్తం చేశారు. వార్డులోని ప్రతి గల్లీ, ప్రతి సమస్యపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి శశిరేఖ అని, సామాన్యుల కష్టసుఖాలు తెలిసిన జన నాయకురాలిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఓటర్లపై ఉందని ఆయన పిలుపునిచ్చారు.అభ్యర్థి శశిరేఖ మాట్లాడుతూ.. కౌన్సిలర్‌గా ఎన్నికైన తర్వాత వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు, ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డు ప్రజల ఆశీస్సులు తనపై ఉంచాలని, సీరియల్ నెంబర్ 4 ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనను విజయపథంలో నడిపించాలని ఆమె కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. వెంకటేష్ యాదవ్,వార్డు ప్రజలు, కార్యకర్తలు, మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అగ్ని ప్రమాదం: షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం







**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 09(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా బద్దుల పెద్ద పెంటయ్య ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతైంది.పెంటయ్య కుటుంబ సభ్యులు నిద్రలో ఉండగా అర్ధరాత్రి ఒక్కసారిగా ఇంట్లో మంటలు చెలరేగాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు వేగంగా వ్యాపించడంతో గమనించిన బాధితులు ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. స్థానిక కాలనీ యువకులు వెంటనే స్పందించి, ప్రాణాలకు తెగించి సాహసోపేతంగా మంటలను ఆర్పివేశారు. వారి సమయస్ఫూర్తి వల్ల పక్కనే ఉన్న ఇతర ఇళ్లకు మంటలు వ్యాపించకుండా నివారించగలిగారు.ఈ ప్రమాదంలో ఇంట్లోని బీరువాలో భద్రపరుచుకున్న రూ. 60 వేల నగదు, రెండు తులాల బంగారంతో పాటు,భూమి పట్టా కాగితాలు, బట్టలు, నిత్యావసర వస్తువులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, నష్టపరిహారం అందించి ఆసరాగా నిలవాలని బాధితుడు పెంటయ్య కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాడు.

## ఓటర్ చైతన్య ర్యాలీ- డాక్టర్ కేశవులు ముదిరాజ్



**నల్గొండ ప్రభాత సూర్య :** మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నల్గొండలో ఓటరు చైతన్య భారీర్యాలీ. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు ప్రారంభించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పెద్ద గడియారం వరకు సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, మహిళలు దారి పొడుగునా ఓటు వేద్దాం – ప్రజాస్వామ్యాన్ని కాపాడుధాం, బుల్లెట్ కన్నా బ్యాలెట్ మిన్న, మై ఓట్ మై ఇండియా తదితర నినాదాలతో మార్మోగించారు. ఈ సందర్భం డా. కేశవులు ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ నెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో పురపాలిక పరిధిలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు ను వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలన్నారు. నచ్చిన అభ్యర్థులకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థులు ఎవరు నచ్చని పక్షంలో నోటా కు ఓటు వేయాలని, ఎట్టి పరిస్థితుల్లో ఓటును దుర్వినియోగం చేయొద్దని సూచించారు. రోడ్లు, డ్రైనేజ్, మంచి నీరు, పారిశుధ్యం, విద్య, వైద్య, మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో, అభివృద్ధి చేసే వారిని ఎంచుకోవాలని తెలిపారు. ఓటు విలువైనది అని చెబుతూ దానిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యా వంతులు, మహిళలు, యువత, అన్ని వర్గాల ప్రజలు మున్సిపల్ ఎన్నికలలో వంద శాతం ఓటు హక్కు వినియోగించుకుని ఓటరు గెలుపొందాలని కోరారు. ఈ సందర్భంగా మహిళలతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి జాతీయ అధ్యక్షులు దుష్యర్ల సత్యనారాయణ, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సలహాదారుడు కోట్ల రామలింగయ్యా, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పుష్పలత, చైతన్య సుధా, ఎన్జీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు నర్సింగ్ కోటయ్యా, అంకూస్, గ్రంథపాలకులు రాజారాం, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నోముల శంకర్ యాదవ్, క్రాంతి, సభ్యులు యాదగిరిగౌడ్, చర్లపల్లి అశోక్, పరమేశ్ కర్ణాకర్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



షర్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన ఇల్లును సందర్శించిన

## సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 09(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన బద్దుల పెద్ద పెంటయ్య ఇల్లు షర్ట్ సర్క్యూట్ తో ఆదివారం అర్ధరాత్రి ఇల్లు కాలింది. బట్టలు, 60 వేల రూపాయలు, బంగారం పూర్తిగా కాలిపోయి బూడిదయ్యాయి. ఇల్లు దగ్ధమైన సమాచారం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి దగ్ధమైన ఇల్లుని సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించి నష్టపరిహారం అందేలా చూస్తానని హామీ ఇచ్చిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

## ఓట్ల కోసం అభ్యర్థుల డబ్బు, సామాగ్రి తో పాటు కూరగాయల పంపిణీ

మిర్యాలగూడ ఫిబ్రవరి 9:-( ప్రభాత సూర్య) : గతంలో ఏ ఎన్నికల్లో జరగని పంపిణి మిర్యాలగూడ మునిసిపల్ ఎన్నికల్లో కొంతమంది అభ్యర్థులు కూరగాయల సంచి ఇంటింటికి పంపిణి చేయడం వింతల్లో ఒకటిగా చేరింది. కూరగాయల పాలితిన్ కవర్ లో కిలో టమోటా, ఒక సొరకాయ, ఆలుగడ్డలు, ఉల్లిగడ్డలు, బీరకాయ, దొండ, బెండ, పచ్చి మిర్చి, పావు కిలో క్యారట్, కాకరకాయ, అందించారు. డబ్బు, మద్యం, చికెన్ టోకెన్లు పంపిణి చేయగా మరి కొంతమంది స్టీల్ గిన్నెలు, పళ్ళాలు ఇతర సామాగ్రి పంపిణి చేశారు. ఇవి గాక ఓటర్ కు 500 రూపాయల నుండి 1,000 రూపాయల వరకు ఈ రోజు వరకు పంపిణి చేశారు. ఈ సారి మునిసిపల్ ఎన్నికల్లో కొంతమేరకు గిట్టుబాటు అవుతున్నదని ఓటర్లు అంటున్నారు. అయితే ప్రజాస్వామ్యవాదులు ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కోరుతున్నారు.



## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్



**సశీస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 09(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సశీస్థాన్ నారాయణపూర్ మండలం అల్లందేవిచెర్వు గ్రామంలో ఎంజి- ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పథకం ద్వారా వందరోజుల పనిలో భాగంగా జేరిపోతు వాగు నుండి కొత్తచెరువు లోకి వెళ్లే నీటి కాలువను శుభ్రంపరిచే కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఆ గ్రామ సర్పంచ్ సౌజన్య రాజుగౌడ్ ఈ సందర్భంగా సర్పంచ్ సౌజన్య రాజు గౌడ్ మాట్లాడుతూ ఎంజి- ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో ప్రస్తుతం వందరోజులు పని దినాలుగా ఉన్న ఈ యొక్క పథకాన్ని విబిజి- ఆర్ఏఎంజి గా పేరు మార్చి ఈ పథకం ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ప్రస్తుతం వంద రోజులు ఉన్న ఈ యొక్క పథకాన్ని 125 రోజులకు పెంచడం హర్షణీయమని,దానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ఉపాధి హామీ కూలీలందరి తరపున భారత ప్రధాని నరేంద్ర మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బ్రహ్మాచారి ఉప సర్పంచ్ ముత్యాల, కవిత స్వామి యాదవ్,వార్డు సభ్యులు కృష్ణవేణి,నరేష్ గౌడ్, లింగస్వామి గౌడ్, గుండు లింగస్వామి గౌడ్, అంతటి శివశంకర్ గౌడ్, గోధుమగడ్డ భవాని,లింగారెడ్డి, కారోబార్ అంతటి నాగరాజుగౌడ్ ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడల రద్దుకై, ప్రైవేటీకరణపై
# కార్మిక లోకం కన్నెర్ర చేయాలి...





- పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కరణ సాధ్యం...
- ప్రభుత్వ రంగ కార్మికులు పోరాటాలలోకి రావాలి...
- ప్రభుత్వ రంగం ఉంటేనే హక్కులు చట్టాలు ఉంటాయి...
- బిహెచ్ఎల్లో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె సదస్సు...
- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ వీరయ్య

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 09:** సోమవారం బిహెచ్ఎల్లోని అంబేద్కర్ భవన్లో ఐఎన్టీయూసీ, హెచ్ ఎం ఎస్, సి ఐ టి యు సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12 న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె సందర్భంగా సన్నాక సమ్మె సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా బిహెచ్ఎల్ సిఐటియు యూనియన్ అధ్యక్షుడు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ వీరయ్య హాజరై మాట్లాడారు. ఐ ఎన్ టి సి జనరల్ సెక్రెటరీ మహిపాల్ రెడ్డి, హెచ్ ఎం ఎస్ మాజీ అధ్యక్షుడు కంది శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కోశాధికారి కే రాజయ్య, ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ తదితరులు మాట్లాడారు. ఎస్ వీరయ్య మాట్లాడుతూ ప్రభుత్వ రంగం కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు, ప్రభుత్వ రంగం ఉంటేనే కార్మికులకు హక్కులు, చట్టాలు నిలబడతాయని అన్నారు. దేశంలో మొదట ప్రభుత్వ రంగంలోనే హక్కులు, సౌకర్యాలు పోరాడితే వచ్చాయని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగము ప్రైవేటీకరణ కాకుండా కార్మికులు కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు, పాలకులు దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా అమ్ముతున్నారని, ఆదానీ, అంబానీలకు ధార దత్తం చేస్తూరని ఘాటుగా విమర్శించారు. అలాగే లేబర్ కోడ్ లు రద్దయ్యే వరకు కార్మిక లోకం కన్నెర్ర జేయాలని కోరారు. ప్రభుత్వ రంగ కార్మికులు పోరాడలేరనేది విమర్శ పోవాలని ఆయన అన్నారు, దేశవ్యాప్తంగా అనేక ప్రభుత్వ రంగాలలో పోరాటాలు జరిగాయని, విజయాలు సాధించారని గుర్తు చేశారు. కార్మికులందరూ కలిసి ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగిరాక తప్పదని ఆయన అన్నారు, ఉత్తర ప్రదేశ్ లో విద్యుత్ కార్మికుల పోరాటం, కర్ణాటకలో సాంసంగ్ కార్మికుల పోరాటం, మహారాష్ట్రలో రైతన్న పోరాటాలు ఇటీవల కాలంలో విజయాలు సాధించాయని వారు అన్నారు. ఐక్య పోరాటలకు ప్రాధాన్యత ఉందని వారు అన్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను తీసివేస్తుందని వారు తీవ్రంగా విమర్శించారు, కార్మిక చట్టాల రక్షణ కోసం అందరు ఐక్యంగా పోరాడాలని కోరారు, సమ్మె రోజు కార్మికులందరూ పోరుబాటలో ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో ఐ ఎన్ టియు సి నాయకుడు కే మధు, హెచ్ఎంఎస్ నాయకుడు గడ్డం శ్రీనివాస్,= స్వామి, నరేందర్, సిఐటియు నాయకుడు నాగులు భాషా, పెంటయ్య, శ్రీనివాస్, కుమారస్వామి, లింగరాజు, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

## ఓడిఎఫ్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- కనీస వేతనం రూ.26,000 పెంచాలి
- కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోర్స్ రద్దు చేయాలి
- ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
- సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు అతిమేల మానిక్





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 09:** ఎద్దుమైలారం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ (ఓడిఎఫ్) లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం రూ 26,000 పెంచాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. ఈరోజు కంది మండలం ఎద్దు మైలారం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ (ఓడిఎఫ్) కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో హాజరై అతిమేల మానిక్ మాట్లాడుతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని అన్నారు. కార్మికుల హక్కుల మీద తీవ్రమైన దాడి చేస్తుందని అన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ తెచ్చిందని అన్నారు. పర్మినెంట్ అనేది లేకుండా చేసి ఎఫ్టిఈ పేరుతో ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుంది అని అన్నారు. ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఓడిఎఫ్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26,000 పెంచాలని, మెడికల్, ఇన్సూరెన్స్, షూ,యూనిఫాం క్యాంటీన్ ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించాలి ఉద్యోగ బాధ్యత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులు హక్కులను ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రాజు సిఐటియు సీనియర్ నాయకుడు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం.....



**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖానమెట్ ఆర్చ్ వద్ద సోమవారం మధ్యాహ్నం గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. మృతురాలి వయస్సు సుమారు 50-60 సంవత్సరాల మధ్య ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. సమాచారం అందుకున్న మాదాపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి తదుపరి చర్యల నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఆమె ఆనియన్ రంగు పూల డిజైన్ ఉన్న చీర, మెరూన్ రంగు జాకెట్, గ్రే రంగు హూడీ ధరించి ఉండగా, రెండు చేతులకు బ్యాంగిల్స్ ఉన్నాయి. పరిశీలనలో ఎటువంటి గుర్తింపు కార్డు లభించలేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మాదాపూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## ఘనంగా మాజీ మేయర్ నీలగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 09 (ప్రభాత సూర్య):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ నీలగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా ప్రగతి నగర్ నాయకులు నీల గోపాల్ రెడ్డికి శాలువతో సత్కరించి, మొక్కను అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ నాయకులు బోట్ల తిరుపతి, శరత్ రెడ్డి, వడ్లకొండ సందీప్, విజయభాస్కర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ పూర్తి

ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 09 :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్ పాండు సమక్షంలో సోమవారం పూర్తి చేశారు. కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఎన్నికలు నిర్వహించవలసి ఉన్న జిల్లాలోని సదాశివపేట , సంగారెడ్డి, కోహీర్, జహీరాబాద్, నారాయణఖేడ్, జిన్నారం, ఆందోల్-జోగిపేట్, ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులను మూడవ ర్యాండమైజేషన్ ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించారు. అదేవిధంగా మైక్రో అబ్జర్వర్ల రెండో విడత ర్యాండమైజేషన్ కూడా పూర్తి చేశారు. ర్యాండమైజేషన్ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ల ఏర్పాట్లు
# పకడ్బందీగా చేయాలి

**ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలి.. అదనపు కలెక్టర్ పాండు**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 09 :** సంగారెడ్డి జిల్లాలో ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు అన్ని విధాల సౌకర్యవంతంగా ఉండేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పాండు మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. ముఖ్యంగా సమర్థవంత మైన కమ్యూనికేషన్ ప్లాన్ ఉండాలని ఆయన స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ నుండి మున్సిపల్ కమిషనర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ, ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అన్ని డిస్ట్రిబ్యూషన్--రిసెప్షన్ (డి.ఆర్.సి) కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులు, తాగునీటి సౌకర్యం, భోజన ఏర్పాట్లు తప్పనిసరిగా చేయాలని సూచించారు. పోలింగ్ రోజున కూడా పోలింగ్ సిబ్బందికి భోజన సదుపాయం కల్పించాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ మెటీరియల్ తో పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు ఎస్కార్ట్ వాహనంతో మాత్రమే తరలించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను డీజీటీ వాహనంలో ముందు, వెనుక ఎస్కార్ట్ వాహనాలతో మాత్రమే స్ట్రాంగ్ రూములకు తరలించాలని సూచించారు. జోనల్ ఆఫీసర్లు, ఆర్వోలు, ఎన్నికల సిబ్బంది ప్రతి ఒక్కరూ ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అందరూ సమిష్టిగా కృషి చేసి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో చేయాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రం వారీగా కౌంటర్ల ఏర్పాటు, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, బ్యాలెట్ బాక్సుల నిర్వహణ, రూట్ వారీగా బస్సుల ఏర్పాటు, పోలింగ్ కు ముందు రోజు పోలింగ్ కేంద్రాలలో చేపట్టాల్సిన ఏర్పాట్లు తదితర అంశాలపై జడ్పీ సీఈఓ కీలక సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, డీఆర్డీఓ అదనపు పీడీ బాలరాజ్, మున్సిపల్ కమిషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**మర్రిగూడ ఫిబ్రవరి 9 ప్రభాత సూర్య :** మర్రిగూడ మండలంలోని సరంపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని నల్లగొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ సోమవారం రోజు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మికంగా సందర్శించారు ఈ తనిఖీ అంగన్వాడీ సిబ్బంది ఒక్కసారి షాక్ గురయ్యారు. గ్రామీణ ప్రాంతంలో. మహిళ శిశు సంక్షేమ పథకాలు అమలు తీరు క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నక్క రాములమ్మ రవి, తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్, ఎంపీడీవో మునయ్య, సి పి డి ఓ సక్కుబాయి, ఉన్నారు

## మిర్యాలగూడ పురపాలక ఎన్నికలలో ఓటర్లకు పంచాల్సిన ఓటర్ స్లిప్పుల పంపిణీ హస్తావ్యస్తం



**మిర్యాలగూడ ఫిబ్రవరి 9:- (ప్రభాత సూర్య):** మిర్యాలగూడ మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా 48 వార్డుల్లో ఓటర్ స్లిప్పుల పంపిణి మందకోడిగా సాగుతున్నది. మున్సిపాలిటీలోని 48 వార్డుల్లో సుమారు 92,200 మంది ఓటర్లుండగా ఓటర్ స్లిప్పుల పంపిణికి పట్టణంలోని 90 మంది అంగన్వాడీ టీచర్లైనా బూత్ లెవెల్ ఆఫీసర్స్ (బిఎల్ఓ)లకు పంపిణి బాధ్యతలు అప్పగించారు. ఈ నెల 5న ఓటర్ స్లిప్పులు ఒకొక్క బిఎల్ఓకు 500 నుండి 1,000వరకు స్లిప్పులు అప్పాజెప్పారు. ఈ నెల 7వరకు పూర్తి చేయాలన్నారు. అయితే సంతోష్ నగర్ లోని ఖాజాహామీదుద్దీన్ ఇంట్లో నలుగురు ఓటుర్లు ఉండగా ముగ్గురికే స్లిప్పులు అందజేశారు. పంపిణి చేసిన బిఎల్ఓ జ్యోతిని ఇంకో స్లిప్పు అడిగితే రాలేదంటున్నారు. అదేవిధంగా కొన్ని చోట్ల ఇంటి నంబర్లు సక్రమంగా లేవని వెతకడం కష్టమవుతుందని జిపిఓ శ్రీనివాస్, బిఎల్ఓలు బొందు పార్వతి, రజితలు అంటున్నారు. పోలింగ్ ఒక రోజే గడువు ఉంది మాకు స్లిప్పులు రాలేదని ఓటుర్లు పలువురు ఆందోళన చెందుతున్నారు. ఇదీ ఇలా ఉండగా ప్రతి పోలింగ్ కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఉంటుందని అక్కడ బిఎల్ఓలు ఓటర్ స్లిప్పులు అందజేస్తారని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు అంటున్నారు.



## నల్గొండ పలు కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో గోలి శ్రావణ్ రెడ్డి

**నల్గొండ ప్రభాత సూర్య :** నల్లగొండ కార్పొరేషన్ ఎన్నికలో భాగంగా సోమవారం గోలి శ్రావణ్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌తో కలిసి కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ ట్రెండ్ యూనియన్ ఐ ఎన్ టి యు సి మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు గోలి శ్రావణి రెడ్డి నల్గొండ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉధృతంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌తో కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ ట్రెండ్ యూనియన్ ఐ ఎన్ టి యు సి మహిళా విభాగం అధ్యక్షురాలు గోలిశ్రావణి రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్పొరేషన్ పరిధిలోని పలు వార్డుల్లో పర్యటిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలతో నేరుగా మమేకమై కాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణను చూసి కాంగ్రెస్ పార్టీ విజయంపై నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాలాజీ నగర్ కాలనీలో డ్రైనేజ్ సమస్యకు తక్షణ పరిష్కారం

### కాంగ్రెస్ నాయకులు జిట్టా సునీల్ కుమార్ యాదవ్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 09 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్ లో శ్రీ సంజీవని హనుమాన్ మందిరం వద్ద గత రెండు రోజులుగా డ్రైనేజ్ పొంగిపొర్లుతూ భక్తులకు, కాలనీవాసులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిట్టా సునీల్ కుమార్ యాదవ్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకునేలా సూచించారు. అధికారుల తక్షణ స్పందనతో డ్రైనేజ్ సమస్యను వెంటనే పరిష్కరించారు. కాలనీవాసులు సమస్యను త్వరితగతిన పరిష్కరించినందుకు నాయకుడికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దళిత మహిళపై జరిగిన దాడిని ఖండించండి

### కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పరుశురాములు, టి ఎమ్మార్పిఎస్ నాయకులు మొండికత్తి లింగయ్య




మిర్యాలగూడ, ఫిబ్రవరి 9:-( ప్రభాత సూర్య): సమాజంలో దళితులపై రోజుకిరోజు దాడులు పెరుగుతున్నాయి సంబంధం లేని విషయం తన బాధ్యులని చేసి దాడులు చేస్తున్నారని కెవిపిఎస్ కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరశురాములు, తెలంగాణ ఎమర్పిఎస్ నేత మొండికత్తి లింగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మిర్యాలగూడ లోని బాపూజీ నగర్ లోని దళిత మహిళ అయిన మొండికత్తి జనకమ్మపై విచక్షణ రహితంగా దాడి చేసిన కొత్త శ్రీను భార్య స్వప్నాలు మాదిగలు మా ఇంటి ముందు నుండి వెళ్లొద్దని అసలు మాదిగ కులస్తులు మా ఇంటి వైపు కూడా చూడొద్దని రోడ్డుపై వెళ్తున్న జానకమ్మపై రక్తాలు వచ్చేలా దాడి చేసి ఇష్టానుసారంగా కొట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు, జానకమ్మను పరామర్శించి అనంతరం మాట్లాడుతూ హైటెక్ యుగంలోని ఈ రోజుల్లో దళితులనే కారణంగా ఇంకా దాడులు జరగడం హేయమని ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఇలాంటి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం, హత్యయత్నం కేసులు పెట్టి నిందితులను కఠినంగా చట్టపరంగా శిక్షించాలని ఆయన కోరారు. వారిని ఎస్ఎఫ్ఐ జాతీయ కమిటీ సభ్యులు కంభంపాటి శంకర్ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి సైదానాయక్ దళిత మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు చిత్రం ఉమాదేవి నకిరేకంటి కృష్ణ ,అజయ్ పరామర్శించారు.

# రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో మిర్యాలగూడలో జరిగిన అభివృద్ధి శూన్యం

- రేవంత్ ను నమ్మి ఓటేసిన ప్రజలు కన్నీరుపెడుతున్నారు
- సంక్షేమ పథకాలు బంద్...అభివృద్ధి నిల్
- బీఆర్ఎస్, మిత్రపక్షం బలపరిచిన అభ్యర్థులను బంపర్ మెజారిటీతో గెలిపించుకుందాం
- పురపీఠంపై గులాబీ జెండా ఎగరవేయాలి....అభివృద్ధికి బాటలు వేసుకోవాలి
- ఎమ్మెల్సీ మధుసూదనచారి, మాజీ ఎంపి బడుగుల, మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్ రావు, రంగా రెడ్డి

**మిర్యాలగూడ ఫిబ్రవరి 9:-( ప్రభాత సూర్య):** కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు విని మరోసారి మోసపోవద్దు...మోసపోతే గోసపడతారని మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ లోని పలు వార్డుల్లో ప్రచారం చేసి మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి. బీఆర్ఎస్, సిపిఎం అభ్యర్థులను బంపర్ మెజారిటీతో గెలిపించుకోవాలి. పురపీఠంపై గులాబీ జెండా ఎగరవేయాలన్నారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు చేస్తున్న ప్రచారాన్ని నమ్మకండి అధికారంలో ఉన్నామన్నారు. కాంగ్రెస్ ను గెలిపించకపోతే నిధులు ఆగిపోతాయి వంటి బూటకపు మాటలు నమ్మొద్దన్నారు. పట్టణ అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేయించే బాధ్యత నాదన్నారు. ఓటేసే ముందు విజ్ఞతతో ఆలోచించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ కు బాసటగా నిలవాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్, సిపిఎం బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించి బంపర్ మెజారిటీతో గెలిపించుకుందామని మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 12, 13, 32, 20 వార్డుల్లో రాజ్యసభ మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, రైతు బంధు సమితి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డితో కలిసి





నల్లమోతు భాస్కర్ రావు పర్యటించారు. 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను, సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కారు గుర్తుకు ఓటేయాలని వార్డు ప్రజలను కోరారు. పట్టణంలోని 48 వార్డుల్లో మెజారిటీ స్థానాలను గెలుపొంది పురపీఠంపై గులాబీ జెండా ఎగురవేద్దామని అన్నారు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో నయా పైసా అభివృద్ధి జరగలేదన్నారు. మిర్యాలగూడ పట్టణంలో అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటేయాలని రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. మున్సిపల్ ఎన్నికల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను బంపర్ మెజారిటీతో గెలిపించాలన్నారు. కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను చైతన్య పరచాలి బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి ఓటర్లకు వివరించాలన్నారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ. 2500 ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశాడన్నారు. మైనార్టీలకు అండగా నిలిచింది, షాదీ ముబారక్ ఇచ్చింది బీఆర్ఎస్ మాత్రమే. రేవంత్ రెడ్డి ముస్లింలకు ఒక్క రూపాయి పని చేయలేదన్నారు. ఏకమై కారు గుర్తు అభ్యర్థులను గెలిపించాలన్నారు. 500 ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశాడన్నారు. 24 నెలల్లో ఒక్కో మహిళకు ప్రభుత్వం రూ. 60,000 బాకీ పడింది. కేసీఆర్ ఉన్నప్పుడు బతుకమ్మకు ప్రతి మహిళకు చీర ఇచ్చేది రేవంత్ రెడ్డి వచ్చాక చీర లేదు, గాజులు లేవన్నారు. ఏదో గ్రూపులో ఉన్న కొద్దిమందికి ఇచ్చి చేతులు దులుపుకున్నాడు, ఫ్రీ బస్సు అని చెప్పి మగోళ్లకు డబల్ టికెట్ కొట్టరన్నారు. దేవుడి మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిన రేవంత్ రెడ్డి ఏ ఊర్లో చూసినా సగం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మీరు కారు గుర్తుకు ఓటు గుద్దితే రేవంత్ రెడ్డికి గూబ గుయ్యి అనాలి. అప్పుడే భయపడి హామీలైనా అమలు చేస్తాడు. ఓటుకు 5 వేలుఇస్తామంటారు అవితీసుకొని మోసపోవద్దన్నారు. బిఆర్ఎస్ మైనార్టీలకు అండగా నిలిచింది, షాదీ ముబారక్ ఇచ్చిందన్నారు. రేవంత్ రెడ్డి ముస్లింలకు ఒక్క రూపాయి పని చేయలేదన్నారు. అందరూ ఏకమై కారు గుర్తు అభ్యర్థులను గెలిపించాలన్నారు.

## పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులనునిశితంగా పరిశీలించాలి




### జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్

### పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన అవసరం

### అడిషనల్ కలెక్టర్ పాండు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 09 :** ఎన్నికలలో అత్యంత కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని మైక్రో అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించాలని జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్ సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తుచ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆయన హితవు పలికారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ స్థాయిలో పరిశీలించేందుకు నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్ హాజరై మైక్రో అబ్జర్వర్లకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్లు పరిశీలకులుగా మాత్రమే వ్యవహరించాలని, ఓటింగ్ మరియు కౌంటింగ్ రోజుల్లో పూర్తిస్థాయి ప్రక్రియను గమనించి, గమనించిన అంశాలపై నివేదికలను లిఖితపూర్వకంగా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లు తమ విధులు, బాధ్యతల పరిధిలోనే పనిచేయాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరించి ఆయా మున్సిపాలిటీల పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లకు బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశంపై మైక్రో అబ్జర్వర్లు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను సమర్థవంతంగా పరిశీలించ గలుగుతారని అన్నారు. పోలింగ్ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతోందా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని, గమనించిన అంశాలను వెంటనే జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ పూర్తయ్యే వరకు అన్ని అంశాలను జాగ్రత్తగా గమనిస్తూ, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్ మైక్రో అబ్జర్వర్ల విధులు, బాధ్యతలు , తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ శిక్షణ తరగతుల్లో ఎన్నికల శిక్షణల నోడల్ అధికారి రామాచారి, డీఈఓ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ నర్సింగ్, మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్, మైక్రో అబ్జర్వర్లు, తదితరులు పాల్గొన్నారు.





## దివ్యాంగులకు సహాయక పరికరాల కోసం దరఖాస్తులకు ఆహ్వానం

### జిల్లా సంక్షేమ అధికారి డా. వేల్పుల విజేత

**ఖమ్మం(ప్రభాత సూర్య ప్రతినిధి):** ఖమ్మం జిల్లాలోని (అందులకు మరియు వినికిడి లోపం) గల దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారము మహిళ శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరములో టార్గెట్ పూర్తి కానివి ఈ క్రింద తెలిపినవి ఉచితముగా పంపిణీ చేయుటకు నిర్ణయించడమైనది.

1. ల్యాప్‌టాప్‌లు (హై ఎండ్) దృష్టి లోపం వినికిడి లోపం లోకోమోటర్ వైకల్యం ఉన్నవారికి (పీజీ/తత్సమాన కోర్సులు చదువుతున్న విద్యార్థులు టెక్నికల్ / ప్రొఫెషనల్ మరియు ప్రొఫెషనల్ డిగ్రీ మరియు అంతకంటే ఎక్కువ కోర్సులు చదువుతున్న లోకోమోటర్ వైకల్యం ఉన్న విద్యార్థులు మరియు క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కావాలి)
2. దృష్టి లోపం మరియు వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు (ట్యాబ్) విద్యార్థులు ఇంటర్మీడియట్ మరియు తత్సమాన కోర్సులు చదువుతూ ఉండాలి.
3. దృష్టి లోపం మరియు వినికిడి లోపం ఉన్నవారికి (ల్యాప్‌టాప్‌లు) డిగ్రీ / తత్సమాన కోర్సులు చదువుతున్న వారు మరియు క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కావాల్సిన వారుకావున ఖమ్మం జిల్లాలోని అర్హులైన (అందులకు మరియు వినికిడి లోపం) గల దివ్యాంగులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెబ్ సైటు నందు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమధికారిణి వేల్పుల విజేత తెలియచేసారు. దరఖాస్తు చేసుకోనుటకు గడువు తేది. 10.02. 2026. కావున సంబంధిత అన్ని ధ్రువపత్రములతో దరఖాస్తు చేసుకున్న యెడల అట్టి దరఖాస్తులను జిల్లా ఎంపిక కమిటీ పరిశీలించి అర్హత గల వారిని ఎంపిక చేసి సదరు జాబితాను ఉన్నత కార్యాలయమునకు పంపించిన తరువాత నియమ నిబంధనల ప్రకారం సహాయ ఉపకరణములను ఉచితముగా పంపిణీ చేయబడును. ఇతర వివరాలకై జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించగలరని జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలిపారు.



# పెన్షనర్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## పిఆర్పిఏ రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి మధు

**ఖమ్మం(ప్రభాత సూర్య ప్రతినిధి):** పిఆర్పిఏ ప్రధమ వార్షికోత్సవ సందర్భంగా పిఆర్టియు సంఘ కార్యాలయంలో పిఆర్పి ఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సీనియర్ కార్యకర్త సాదు లక్ష్మణరావు చేతుల మీదుగా జెండా ఆవిష్కరించడమైనది. జెండా ఆవిష్కరణ అనంతరం జరిగిన సభలో మోత్కూరు మధు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్స్ కు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేసి వారికున్న సమస్యల నుండి విముక్తి పొందేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఆర్టియు సంఘ వ్యవస్థాపకులు కీర్తిశేషులు సామినేని హిమవంతరావు కుమారుడు సామినేని రమేష్ దంపతులను ఘనంగా సత్కరించ నైనది.పిఆర్పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొంది 22 నెలలు గడుస్తున్నప్పటికీ జిపిఎఫ్ జిఐఎస్ సరెండర్ లీవ్ ఇవ్వకపోవడం వల్ల పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదన చెందుతున్నారని పిఆర్సి ను వెంటనే ప్రకటించాలని బకాయిలో ఉన్న డిఎ లను విడుదల చేసి, హెల్త్ కార్డ్స్ ని అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ పి ఏ జిల్లా కన్వీనర్ వైవి పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు కందుల వెంకట నరసయ్య చిత్తలూరి ప్రసాద్ గుడిపూడి శ్రీనివాస్ లింగం సతీష్ వినోద్ పి కొండలరావు కొత్త శ్రీనివాసరావు ఎం సీతారామయ్య జగన్మోహన్రావు మోహన్ దాస్ సైదయ్య జి. నారాయణ ఎస్ జగన్ మోహన్ రావు తాత రాఘవయ్య వీరభద్రరావు దామోదర్ రెడ్డి ఎం కాంతారావు నాగేశ్వరరావు మాధవరావు పెద్ద సంఖ్యలో పిఆర్పిఏ పిఆర్టియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం... జనగాం ఉపేందర్ రెడ్డి, యాదగిరి గౌడ్...



**ఆలేరు ఫిబ్రవరి 9 ప్రభాత సూర్య... :** ఆలేరు పట్టణంలో టి,పి,సి,సి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్ సోమవారం రోజున మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తుందని చెప్పారు.గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి ఒకటి కూడా నెరవేర్చకుండా విఫలమయ్యారని అన్నారు. గత 15 ఏళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా విఫలమయ్యారని అన్నారు. ఆలేరు మున్సిపాలిటీలోని ప్రజలందరు సకాలంలో పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం 2 సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తే ఆలేరు ను అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని చెప్పారు. అతి త్వరలో ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని హామీ ఇచ్చిన సంగతి గుర్తు చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్,కాంగ్రెస్ నాయకులు బీర్ల శంకర్,ఆలేరు మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్,యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, రాఘవరపురం మాజీ ఎంపీటీసీ ఆరె ప్రశాంత్,ముదిగొండ శ్రీకాంత్,బిజని భాస్కర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసైన వ్యక్తి మృతి



**గండిపేట్, : ప్రభాత సూర్య:** ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మైలార్ దేవ్ పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పద్మశాలిపురంకు చెందిన బవండ్ల వెంకటేష్(51) హౌస్ కీపింగ్ పనులు చేస్తుంటాడు. నిత్యం మద్యం సేవిస్తూ ఉంటాడు. కాగా ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి వెంకటేష్ బయటకు వెళ్లాడు. దీంతో కుటుంబ సభ్యులు ఫోన్ చేసినా స్పందించలేదు. తిరిగి లక్ష్మీగూడ కట్ట మైసమ్మ దగ్గర ఒక వ్యక్తి చనిపోయి ఉన్నాడని సమాచారం అందింది. దీంతో బక్కన అనే వ్యక్తి పోలీసులకు డయల్ 100 కు కాల్చేయగా ఆ ప్రదేశానికి వెళ్లి మృతుని గురించి చుట్టూ పక్కల వారు విచారించగా బావండ్ల వెంకటేష్ గా గుర్తించారు.ఈ మేరకు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





# చండూరు సమర భేరి

### మున్సిపల్ ఎన్నికల కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న

### మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**చండూరు, ఫిబ్రవరి 09(ప్రభాత సూర్య):** అంగడిపేట నుండి చండూరు పట్టణం సెంటర్ వరకు భారీ ర్యాలీ..ర్యాలీకి బారీగా తరలివచ్చిన మహిళలు ప్రజలు...కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ చండూరులో చాలా సమస్యలున్నాయి వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత నాది చండూరు పట్టణంలోని 10 వార్డుల కాంగ్రెస్ సిపిఐ మిత్రపక్ష సభ్యులను గెలిపించండి నేను అభివృద్ధి చేసి చూపిస్తా మునుగోడు ఉప ఎన్నిక తర్వాత ఇక్కడ ఓటు విలువ పెరిగింది.నా ఎమ్మెల్యే పదవి త్యాగం వల్ల నాకు అన్యాయం జరిగిన మునుగోడు ప్రజలకు న్యాయం జరిగింది. దోపిడీకి వ్యతిరేకంగా, అవినీతికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన గొంతు వినిపించే పరిస్థితి వస్తే నేను ముందుంటా కాంగ్రెస్ ప్రజా పాలనలో రేషన్ కార్డులు ఇచ్చాము సన్న బియ్యం ఇస్తున్నాం. చండూరు మున్సిపాలిటీలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలందరికీ త్వరలోనే ప్రభుత్వ భూమిని గుర్తించి ఇల్లులు కట్టిస్తా రాజగోపాల్ రెడ్డి తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతుంటే కొట్లాడుతూనే ఉంటాడు. పేద ప్రజల కోసం పోరాడుతూనే ఉంటా చండూరులో ఇప్పటివరకు 10% అభివృద్ధి మాత్రమే జరిగింది ఇంకో 90% అభివృద్ధి చేసుకోవాలి. నా బలం బలగం మునుగోడు ప్రజలు మీరు నా వెంట ఉంటే ఎంత దూరమైనా వెళ్తా కొట్లాడుతా కాంగ్రెస్ పార్టీని గెలిపించండి మీ అభివృద్ధికి మీరు ఓటు వేసుకోండి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఈ బహిరంగ సభ చూసిన తర్వాత ప్రత్యర్థి వాళ్లకి ఓటు అడిగే నైతిహక్కు కూడా ఉంటుందా..? రాష్ట్రంలో పెద్ద ప్రజాబలం కలిగిన నేత రాజగోపాల్ రెడ్డి ప్రజల కోసం తపన పడుతున్న నాయకుడు రాజగోపాల్ రెడ్డి తన శక్తి కొలది ప్రజల కోసం రాత్రి బవులు పనిచేస్తున్న వ్యక్తిఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ గల్లంతవ్వాలి మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్రంలో ముఖ్యమంత్రి స్థాయిగా అధికారులతో మాట్లాడి పనులు చేయిస్తున్నారు కాంగ్రెస్ మద్దతుతోనే నేను శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యాను నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా సాగు త్రాగునీరు ప్రాజెక్టులతో పాటు రోడ్ల అభివృద్ధి విద్యుత్తు ఆధునీకరణ కోసము కలిసి పని చేస్తాం. కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు సంధ్యా రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టి బెల్ట్ షాపుల్ని రద్దు చేసిన ఘనత రాజన్నది రాజగోపాల్ అన్న ప్రేమ మునుగోడు కు చాలా అవసరం రాజగోపాల్ అన్న సేవలను తెలంగాణ సమాజం కోరుకుంటుంది. మహిళల ఆత్మగౌరవం కోసం రాజన్న అడుగు ముందుకేసి బెల్ట్ షాపులను నిర్మూలిస్తున్నాడు...

# రాజేంద్రనగర్ అభివృద్ధే ప్రధాన ఎజెండా : శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్






**గండిపేట్, : ప్రభాత సూర్య:** రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన ఎజెండాగా పని చేయడం జరుగుతుందని శాసనసభ్యులు ప్రకాష్గౌడ్ అన్నారు. శంషాబాద్ మండలం పాల్మకూల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం పాల్మకూల్ గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలోని మహిళా సంఘాలు, స్థానిక అవసరాల కోసం కేటాయించిన నిధులతో నిర్మించనున్న భవనాలకు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన రూ.10 లక్షల నిధులతో గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 15 వ ఆర్థిక సంఘం నిధుల నుండి కేటాయించిన రూ.15 లక్షల రూపాయలతో నిర్మించనున్న పల్లె దావకాన భవనానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మహిళా సంఘాల బలోపేతానికి ఈ భవనం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. నిర్ణీత కాలపరిమితి లోగా నాణ్యతతో ఈ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్, ఎంపీడీఓ, వార్డ్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్లమెంట్ లో నితీశ కుమార్,చంద్రబాబు నాయుడు మద్దతుతో ఏర్పడిన మోడీ బీ జే పీ ప్రభుత్వం రైతు,ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేయడం తగునా?.......



**ఆలేరు ఫిబ్రవరి 9 ప్రభాత సూర్య:** విత్తన,విద్యుత్ సవరణ బిల్లు రైతు వ్యతిరేక బిల్లులే నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులపై పిడుగుపాటులాంటివి,యాజమాన్యాలకు కార్మికులను దోచుకోవడానికే ఈ లేబర్ కోడ్ లు. కేంద్రం లో బీ జే పీ నాయకత్వంలో కొనసాగుతున్న ఎన్ డీ యే మోడీ ప్రభుత్వం నితీశ్ కుమార్,చంద్రబాబు నాయుడు ల మద్దతుతో కొనసాగుతున్నదని, ఫలితంగా మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న,అమలు చేస్తున్న నిర్ణయాలు దేశ ప్రజలు వినాశకర పరిస్థితులకు నెట్టబడుతున్నారని అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్) రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య లు అన్నారు.

సోమవారం నాడు ఆలేరు మండలం టంగుటూరు, మందనపల్లి,సాయి గూడెం గ్రామాలలో బీ జే పీ కేంద్ర ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందం రద్దు చేసుకోవాలని,నాలుగు లేబర్ కోడ్ ల అమలును వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర బీ జే పీ మోడీ ప్రభుత్వం దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అమెరికాతో కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందం మూలంగా భారత పరిశ్రమ,వ్యవసాయం,పశుపోషణ రంగాలతో పాటు వాస్తవంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. విత్తన,విద్యుత్ సవరణ,వి బి జీ రామ్ జీ బిల్లులు రైతాంగం యొక్క అస్తిత్వాన్ని ప్రశ్నార్ధకం చేస్తాయని అన్నారు.రాష్ట్రాల పరిధిలో ఉన్న విద్యుత్ ఉత్పాదన,సప్లయ్ కేంద్రం అదీనంలోకి పోవడం వల్ల రాష్ట్రాలు విద్యుత్ విషయంలో బలహీనపడుతాయని, ఉచిత విద్యుత్ అనేది పేదలు ఉపయోగించడం అసాధ్యమని,కేంద్రం రాష్ట్రాలపై పెత్తనం చెలాయించడం చేస్తుందని చెప్పారు.నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులు పోరాడి సాధించుకున్నవని, ఏ పోరాట చరిత్ర లేని,ఎలాంటి త్యాగాలు చేయని బీ జే పీ నేడు కార్మిక చట్టాలను రద్దు చేయడం, యాజమాన్యాలకు అనుకూల మైన కార్మిక కోడ్ లు కార్మికులను ఆకలితో అలమటించే లా చేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, మందనపల్లి గ్రామ ఉప సర్పంచ్ పద్మ శశిరేఖ,జిల్లా ప్రజా సంఘాల నాయకులు మారుజోడు సిద్దేశ్వర్,తమ్మడి అంజయ్య,కడకంచి సత్యనారాయణ, కొమ్మిడి గోపాల్



రెడ్డి,గోవింద్ పరమేశ్,గోధుమ కొమర య్య,మారుజోడు నర్సయ్య,యెలగందుల సిద్దులు, మారుజోడు కుమార్,ఆర్.ఉదయ్, కడకంచి రమేష్ ,తమ్మడి రమేష్,కుర్రి మార్కండేయ, కొత్తపేట వీరమల్లు, కల్లెపు నర్సింహులు, వడ్డేపల్లి సాయి, ఆయా గ్రామాల రైతులు బండి కొమురయ్య,దైతల నర్సయ్య,బీజని సత్తయ్య, బీజని అంజయ్య, కట్టెగొమ్ముల సిద్దారెడ్డి, కొత్తోజు నర్సింహులు, ముద్దేపాక చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నటుడు మోహన్ బాబు విద్యాసేవ ఎలాంటిదో బట్టబయలు అయ్యింది. పైకి నీతి సూత్రాలు వల్లిస్తూ.. జలగల్లా పీక్కుతుంటున్న తీరు వెలుగుచూసింది. తను పేదలకు ఉచితగా విద్యను అందిస్తున్నానని చెబుతున్న బాంబికపు మాటలు ఉత్తవే అని తేలింది. ఇదంతా ఒక ఎత్తయితే ఇటీవల ఓ విద్యార్థి ఆత్మహత్య మరింత కలకలం రేపుతోంది. ఇక్కడి అవినీతిపై ప్రశ్నించిన విద్యార్థులను కిడ్నాప్ చేయించడం చూస్తే మోహన్‌బాబు ఆయన తనయుడు ఎంతకు తెగించారో అర్థం చేసుకోవచ్చు.

# మోహన్ బాబు వర్సిటీలో సినిమా తరహా శిక్షలా ?





నిజానికి కార్పొరేట్ కళాశాలల అవినీతి కథలు అనకొండలా బుసలు కొడుతున్నాయి. అనుమానాస్పద మరణాలు, ఆత్మహత్యలపై ప్రభుత్వాలు కిమ్మనడం లేదు. నయా ఆర్థిక విధానాల పుణ్యమా అని కార్పొరేట్ల చేతుల్లో చిక్కుకున్న విద్యావ్యవస్థకు ఇప్పటికే లాభార్జన ప్రధానంగా మారింది. అక్కడి నుండి తమ ఖజానాలు నింపుకోవడానికి, ఎంతటి దారుణమైనా చేసే మాఫియా ముఠాల స్థాయికి కార్పొరేట్ విద్యా వ్యవస్థ దిగజారుతున్న తీరుకు తాజా పరిణామం ఒక నిదర్శనం. ఇది ఒక్క మోహన్ బాబుకే పరిమితం కాదు. ఇప్పుడు మోహన్‌బాబు వ్యవహారం బయటపడింది. గతంలో నారాయణ, శ్రీచైతన్య స్కూళ్లు, కాలేజీల్లో వందలమంది పిల్లలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనుమానాస్పద మృతి చెందారు. ఇవన్నీ బయటకు రాకపోవడానికి ఘనత వహించిన పాలకుల తీరే కారణం. ఇక మోహన్ బాబు విద్యాసంస్థల వ్యవహారానికి వస్తే..ఫీజుల దందాపై గళమిప్పిన ఎస్ఎఫ్ఐ నేతలను కిడ్నాప్ చేయడానికి తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం బరితెగించిన తీరు దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. బౌన్సర్లతో విద్యార్థి నేతలను బలవంతంగా ఎత్తుకుపోవడం, వారిపై అమానుషంగా దాడి చేయడం వంటి చర్యలు ఆ విశ్వవిద్యాలయంలో నేరాలు వ్యవస్థీకృతమైన తీరుకు, యాజమాన్య నేర ప్రవృత్తికి నిదర్శనాలు. సినిమాలో విలన్‌లా మోహన్ బాబు నిజజీవితంలో కూడా వ్యవహరించారన్న ఆరోపణలకు సమాధానం చెప్పుకోవాలి. విద్యాసంస్థల్లో సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేయడం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం సహజ పరిణామమే. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో జరిగింది కూడా ఇదే! కానీ, విద్యాసంస్థ యాజమాన్యం అన్ని పరిధిలను అతిక్రమించి ప్రశ్నించిన వారిని ఎత్తుకెళ్లి, భౌతికదాడులు చేసి, అంతం చేసేలా వ్యవహరించడం ఖచ్చితంగా బరితెగింపునకు నిదర్శనం. సొంత జిల్లాలో ఇంతటి దారుణం జరిగినా సిఎం చంద్రబాబు ఇప్పటి వరకు నోరు మెదపలేదు. దీనిగురించి ఆరా తీయలేదు. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో ఫీజుల దందాపై దుమారం రేగడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ అధిక ఫీజుల వసూలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆరోపణలు వచ్చాయి. రకరకాల పేర్లతో సాగిన ఫీజుల దందా శృతి మించడంతో నియంత్రణ సంస్థల జోక్యం, కోర్టుల దాకా ఈ వివాదాలు వెళ్ళాయి. దాదాపు 26 కోట్ల రూపాయలను యాజమాన్యం అక్రమంగా వసూళ్లు చేసినట్లు ఉన్నత విద్యామండలి నిర్ధారించింది. అక్రమ వసూళ్లకు పాల్పడటంతో 15 కోట్ల రూపాయల జరిమానాను ఉన్నత విద్యామండలి విధించింది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ కష్టార్జితాన్ని వెనక్కి తీసుకోవడానికి పోరాటం కొనసాగించారు. మరోసారి ఉన్నత విద్యామండలిని ఆశ్రయించారు. ఇది యాజమాన్యానికి నచ్చలేదు. యూనివర్శిటీ ప్రాంగణానికి వారిని పిలిపించి మోహన్‌బాబు కుమారుడు మంచు విష్ణు బౌన్సర్లతో దాడి చేయించడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివిధ విద్యార్థి సమస్యలపై పోరాటాలు చేసే విద్యార్థి సంఘాలు సహజంగానే ఈ దౌర్జన్యంపై దృష్టి సారించింది. విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలన్న డిమాండ్‌తో ఆందోళన చేపట్టింది, ఇది నచ్చని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం విద్యార్థులను బెదిరించడానికి మాఫియా అవతారమెత్తి కిడ్నాప్‌లకు, దాడులకు దిగడం అమానుషం.వివాదం ప్రారంభమైన వెంటనే యాజమాన్యం సంయమనం పాటించి, విద్యార్థులతోనూ, వారి తల్లిదండ్రుల తోనూ చర్చించి ఉంటే పరిస్థితి ఇంత దూరం వచ్చేది కాదు. బయటకు నీతి వాక్యాలు చెప్పే మోహన్ బాబు తన యూనివర్సిటీలో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సింది. కానీ ఆయనకూడా మైనంగా ఉండడం చూస్తుంటే ఇదంతా తెలిసీ చేస్తున్నారనే ప్రచారం సాగింది. విద్యార్థుల నిరసనను అణచివేయాలన్న దృష్టిలో దాష్టీకాలకు తెగించడం సరికాదు. విద్యార్థులు తమ హక్కుల కోసం ప్రశ్నించడం, నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య హక్కు. నా యూనివర్ఇసటీ ఇది అని చెప్పడానిక కుదరదు. తాజా వ్యవహారంలో వెంటనే పోలీసులు స్పందించిన తీరు ప్రశంసనీయం. తక్షణమే వారు స్పందించకుంటే బౌన్సర్ల నిర్బంధంలో ఉన్న విద్యార్థి నేతల పరిస్థితి మరింత ఘోరంగా మారి ఉండేది. ఈ వ్యవహారంలో ఇప్పటికే విశ్వవిద్యాలయ పిఆర్ఓ సతీష్, మోహన్‌బాబు, మంచు విష్ణులపై కేసులు నమోదయ్యాయి. విచారణ పక్రియను వేగంగా పూర్తి చేసి, కిడ్నాపర్లు, వారి వెనుక వున్న వారిని కఠినంగా శిక్షించాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్న మోహన్‌బాబు యూనివర్శిటీని బ్లాక్ లిస్టులో పెట్టాలి. వారి తల్లిదండ్రుల నుండి అక్రమంగా వసూలు చేసిన కోట్లాది రూపాయల మొత్తాన్ని వెనక్కి ఇప్పించాలి. విద్యా సంస్థలు మాఫియా ముఠాలుగా మారకుండా, సామాజిక బాధ్యతతో పని చేసేలా, ఫీజులు, సదుపాయాలు, భద్రత వంటి అంశాల్లో అత్యంత పారదర్శకంగా వ్యవహరించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! అందుకు చంద్రబాబు ప్రభుత్వం తక్షణం పూనుకోవాలి.

ఏ కాకి కూడా ఏకాకి కాదు అంటారు. దీనిని బట్టి ఒంటరిగా ఉండడాన్ని చివరికి పక్షులు కూడా తట్టుకోలేవు. అందువల్లే అవి గుంపులుగా వెళ్తాయి. సమూహం లాగా బతుకుతుంటాయి. పక్షులతో పోల్చి చూస్తే ఎంతో తెలివైన మనుషులు మాత్రం ఇప్పుడు ఒంటరితనాన్ని కోరుకుంటున్నారు. కొందరు అందులో ఆనందాన్ని వెతుక్కుంటుంటే.. మరికొందరేమో ఆ ఒత్తిడి తట్టుకోలేక కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. వారు తీసుకుంటున్న నిర్ణయాలు కుటుంబాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి.ఇటీవల హైదరాబాద్ నగరంలో చర్లపల్లి, ఘట్ కేసర్ ప్రాంతాల మధ్య విజయ రెడ్డి అనే మహిళ ఆత్మహత్య చేసుకుంది. తన కుమార్తె చేతన, కుమారుడు విశాల్ తో ఆమె ఆత్మహత్య చేసుకుంది. విజయ రెడ్డి తన కుమార్తె, కుమారుడితో కలిసి అలా చనిపోడాన్ని చాలామంది జీర్ణించుకోలేకపోతున్నారు.

# విజయారెడ్డి ఆత్మహత్య వెనుక ఏం జరిగింది...





గూడ్స్ రైలు కింద పడి అలా చనిపోవడం అందరిని దిగ్భ్రాంతికి గురిచేస్తుంది.పోలీసులు విజయరెడ్డి ఫోన్, లాప్ టాప్ స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపిస్తున్నారు. అయితే ఇప్పటికే కొంతమందిని పోలీసులు విచారించారు. ఈ కేసులో ఇప్పటికే పోలీసులు ఒక ప్రాథమిక అంచనాకొచ్చారు. విజయ రెడ్డి ఒంటరితనం వల్లే ఇంతటి దారుణానికి కారణమని తెలుస్తోంది. ఈ ఘటన కంటే ముందు విజయ రెడ్డి కారులో ప్రయాణించారు. ఆ సమయంలో ఆమె పిల్లలు కూడా ఉన్నారు. జీవితం.. ఎదురయ్యే సవాళ్లు.. ఒంటరితనం వంటి వాటిని పిల్లలకు విజయ రెడ్డి వివరించినట్టు తెలుస్తోంది. అందువల్లే వారు కూడా తల్లితో పాటు వెళ్లిపోయారు. ఈ ఘటన జరిగిన తర్వాత విజయ రెడ్డి, ఆమె పిల్లలకు వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. భర్త సురేందర్ రెడ్డి దుబాయ్ నుంచి వచ్చిన తర్వాత అంత్యక్రియలు జరిపారు.సురేందర్ రెడ్డి కి విజయకు 2007లో పెళ్లి జరిగింది. సురేందర్ కు 4 సంవత్సరాల క్రితం ఉద్యోగం రావడంతో దుబాయ్ వెళ్లిపోయాడు. విజయ రెడ్డి తన పిల్లలతో కలిసి ఉప్పల్ డిపోలో రాఘవేంద్ర నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. విజయ రెడ్డి తో పాటు ఆమె తల్లి కూడా ఉంటున్నారు. విజయరెడ్డి ఐటీ ఇండస్ట్రీలో పనిచేస్తారు. ఆమె విధులు కూడా రాత్రిపూట ఉంటాయి. అందువల్లే పిల్లల్ని హాస్టల్లో ఉంచి చదివిస్తున్నారు. అయితే పిల్లల భవిష్యత్ కోసం విజయ రెడ్డి, సురేందర్ రెడ్డి ఉద్యోగాలు చేస్తున్నారు. సురేందర్ రెడ్డి దుబాయ్ లో ఉన్నారు. నాలుగేళ్లు ఆయన అక్కడే ఉండడంతో విజయ రెడ్డి లో ఒంటరితనం అనే భావన వ్యాపించింది. దీనికి తోడు గడచిన 15 రోజులుగా ఆమె ఒంటరితనంతో తీవ్రంగా ఇబ్బంది పడింది. స్నేహితులు, కుటుంబ సభ్యులు, తెలిసిన వారితో ఇదే విషయం చెప్పి బాధపడేది.తన ఆత్మహత్య లేఖను వాట్సాప్ స్టేటస్ గా విజయ రెడ్డి పెట్టింది. దీనిని బట్టి ఆమె ఎంత వేదనకు గురిందో అర్థం చేసుకోవచ్చు. హాస్టల్ నుంచి తన పిల్లల్ని తీసుకొచ్చిన విజయ రెడ్డి.. తన కారును చర్లపల్లి రైల్వే స్టేషన్ లో పార్కింగ్ ప్లేస్ లో నిలిపింది. పార్కింగ్ నిర్వాహకులు ఇచ్చే చీటీ మీద.. తనకు బతికే ఉద్దేశం ఏమాత్రం లేదని.. తన చనిపోతే పిల్లలు కూడా ఒంటరి అవుతారని భావించి.. ఈ నిర్ణయం తీసుకుంటున్నానని రాసింది. ఆ చీటీని కారులోనే ఉంచింది. దానిని ఫోటో తీసి వాట్సప్ స్టేటస్ గా పెట్టింది.విజయ రెడ్డి ఐటి ఇండస్ట్రీలో పనిచేస్తూ ఉంటుంది. ఆమె బృందంలో 15 మంది ఉన్నారు. చివరగా ఆమె ఇద్దరు ఐటీ నిపుణులతో చాటింగ్ చేసినట్టు తెలుస్తోంది. వారిద్దరిని కూడా పోలీసులు విచారించారు. అయితే ఇందులో ఒక వ్యక్తి ఐ యాం సారీ మేడం అని మెసేజ్ పెట్టారు. దానిని పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఐటీ ఇండస్ట్రీలో పని చేస్తున్నప్పుడు ఇటువంటి తప్పులు సర్వ సాధారణమని.. అందువల్లే ఆమెకు అటువంటి సందేశాలు నిత్యం పంపుతూ ఉంటామని ఉద్యోగులు చెప్పారు. మరోవైపు విజయ రెడ్డి కుటుంబంలో ఏవైనా ఆస్తి తగాదాలు.. ఇతర ఇబ్బందులు ఉన్నాయా.. అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పొలిటికల్ హీట్ పెంచుతున్న పార్టీలు

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల హీట్ నడుస్తోంది. అధికార, విపక్షాలు ప్రచార రంగంలో దూసుకెళ్తున్నాయి. ఈ క్రమంలో జనసేన చీఫ్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ ఎంట్రీ ఇప్పుడు పొలిటికల్ హీట్‌ను పెంచుతుంది.మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్ధతుగా పవన్ ప్రచారం చేయనున్నారు. దీంతో అన్న వస్తున్నారంటూ తెలంగాణ జనసేన నేతలు ఫుల్ ఖుష్ అవుతున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో జనసేన అభ్యర్థులు సైతం బరిలో నిలిచారు. బీజేపీకి మద్దతు మద్దతే ఇటు పోటీపోటీనే అంటూ నిజామాబాద్, నల్లగొండ, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, వరంగల్ జిల్లాల్లో జనసేన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, వాళ్ల గెలుపుకోసం కూడా పవన్ ప్రచారం చేస్తారని పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే పవన్ తెలంగాణ ఎంట్రీపై అప్పుడే నెక్స్ట్ లెవల్ రాజకీయం షురూ అయ్యింది. అధికార కాంగ్రెస్, జనసేన మధ్య మాటల యుద్ధం పొలిటికల్ కాక రేపుతోంది.తెలంగాణలో జనసేనకు అసలు చోటే లేదని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. గతంలో తెలంగాణ భాష, సంస్కృతిని తక్కువ చేసి మాట్లాడిన పవన్ కల్యాణ్‌ను ప్రజలు ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మే ప్రసక్తే లేదని ఘాటుగా రియాక్ట్ అయ్యారు. పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకుంటే సరిపోతుందంటూ విమర్శలు గుప్పించడం ఇప్పుడు రచ్చ లేపుతోంది. మహేష్‌కుమార్ గౌడ్ కామెంట్స్‌పై తెలంగాణ జనసేన నుంచి గట్టి కౌంటరే వచ్చింది. కాంగ్రెస్ కేవలం తెలంగాణ పార్టీనా...? బీఆర్ఎస్, బీజేపీలు కేవలం తెలంగాణలోనే పనిచేస్తున్నాయా...? వాళ్ల పార్టీల్లానే మాది కూడా ఓ పార్టీ అంటూ జనసేన ఎక్స్‌లో స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. జనసేన కేవలం ఆంధ్ర కోసం పెట్టిన పార్టీ కాదని...ప్రాంతీయ విభేదాలు సృష్టించాలని చూస్తే ఊరుకునేదిలేదని ఫుల్ సీరియస్ అయ్యింది.అసలు మహేష్‌కుమార్ గౌడ్‌కి పవన్ గురించి మాట్లాడే అర్హత లేదని జనసేన తెలంగాణ ఇన్‌ఛార్జ్ శంకర్ గౌడ్ అన్నారు. పవన్ గోల్డెన్ లెగ్ చూసి అధికార కాంగ్రెస్‌కి భయం పట్టుకుందన్నారు. మహారాష్ట్రలో పవన్ ప్రచారం చేస్తే బీజేపీ గెలిచింది కాబట్టి.. ఇక్కడా అలాంటి సీనే రిపీట్ అవుతుందని కాంగ్రెస్ నేతలు వణుకుతున్నారంటూ విరుచుకుపడ్డారు. ఈనెల 7,8 తేదీల్లో పవన్ తెలంగాణలో ప్రచారం నిర్వహించనున్నారు. మరి ఆయన ఎంట్రీకి ముందే ఈ రేంజ్‌లో రచ్చ నడుస్తుంటే... ఆ తర్వాత పొలిటికల్ సీన్ ఎలా ఉండబోతోందన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది.



## పొల్యూషన రాజధానిగా

# హైదరాబాద్

దేశరాజధాని ఢిల్లీ వాయు కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారింది. అక్కడున్న ప్రజలు.. వాయు కాలుష్యం బారిన పడి ఆరోగ్యాన్ని పోగొట్టుకుంటున్నారు. వీవీఐపీలు ఢిల్లీ వదిలి శివారు ప్రాంతాలకు మకాం మార్చేస్తున్నారు. అదే బాటలో ముంబై, చండీగఢ్ నడుస్తున్నాయి. అయితే వీటి బాటలోనే సౌత్ లో కీలక కేపిటల్ హైదరాబాద్ తయారైంది. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో కాలుష్యం ఎయిర్ పొల్యూషన్ ఇండెక్స్ నిర్దేశిత ప్రమాణాలను దాటేసింది.భాగ్యనగరం వాయు కాలుష్య కోరల్లో చిక్కుకుంటోంది. దేశ రాజధాని ఢిల్లీ, ముంబై వంటి నగరాలతో పోలిస్తే గాలి నాణ్యత మెరుగ్గా ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ, దక్షిణాది రాష్ట్రాల మెట్రో నగరాలతో పోల్చితే హైదరాబాద్‌లోనే పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) వెల్లడించింది.హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఎయిర్ పొల్యూషన్ ఇండెక్స్' సదస్సులో పీసీబీ విడుదల చేసిన గణాంకాలు నగరవాసులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం గాలిలో సూక్ష్మ ధూళికణాలు (్రపీ-10) 40 మైక్రోగ్రాములు ఉండాలి. కానీ, హైదరాబాద్‌లో ఇది 82 నుంచి 88 ఎంజీల వరకు ఉంటోంది. అంటే ఉండాల్సిన దానికంటే రెట్టింపు కాలుష్యాన్ని మనం పీలుస్తున్నాం. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) పరిమితి 60 ఎంజీతో పోల్చినా, హైదరాబాద్‌లో 35 శాతం అధిక కాలుష్యం ఉన్నట్లు స్పష్టమైంది.గత ఏడాది పొడవునా నగరంలో ఒక్క రోజు కూడా 'స్వచ్ఛమైన గాలి' ఉన్నట్లు రికార్డు కాలేదు. గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) కేవలం 'మధ్యస్థం' లేదా 'సంతృప్తికరం' స్థాయిలకే పరిమితమైంది. ఈ ఏడాది జనవరిలో పీఎం-10 స్థాయి గరిష్ఠంగా 105 ఎంజీ వరకు వెళ్లడం నగర గాలిలో పెరుగుతున్న విషతుల్యతకు నిదర్శనం.నగరంలో వాహనాల రద్దీ పెరగడంతో ఏడు ప్రధాన ప్రాంతాలను 'కాలుష్య హాట్‌స్పాట్లు'గా అధికారులు గుర్తించారు. అవి ఖైరతాబాద్-కోఠి, జీడిమెట్ల, బీహెచ్ఈఎల్-అమీర్‌పేట, నాంపల్లి-చార్మినార్, మెహిదీపట్నం-హైటెక్‌సిటీ-కూకట్‌పల్లి, సికింద్రాబాద్-సైనిక్‌పురి, ఎల్‌బీనగర్-కోఠి. ఈ ప్రాంతాల్లో గాలి నాణ్యతను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు అవసరమని పీసీబీ స్పష్టం చేసిందివాయు కాలుష్యం పెరగడానికి కేవలం వాహనాలే కాకుండా, నగర శివార్లలో జరుగుతున్న నిర్మాణ పనులు, పరిశ్రమల ఉద్గారాలు కూడా ప్రధాన కారణమవుతున్నాయి. పీఎం-10 స్థాయి పెరగడం వల్ల శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెంచకపోతే గాలి నాణ్యత మరింత పడిపోయే ప్రమాదం ఉంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.